Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 104 | Sunday 23.03.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 104 | ఆదివారం 23. 03. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

## పోసాని కృష్ణమురళి... విడుదల



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : చంద్రబాబు నాయు డు, పవన్ కల్యాణ్, నారా లోకేష్‌ల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పోసాని కృష్ణమురళి అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. గత కొన్ని రోజుల నుంచి ఆయన గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. నిన్న ఆయనకు గుంటూరులోని సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో శనివారం ఆయన జైలు నుంచి విడుదల అయ్యారు. వైసీపీ నేత అంబటి రాంబాబు జైలు వద్దకు వెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చిన పోసానికి స్వాగతం పలికారు. ఆ తర్వాత పోసాని తన కుటుంబసభ్యులతో కలిసి కారులో అక్కడినుంచి వెళ్లిపోయారు. కాగా, మార్చి 23వ తేదీ వరకు పోసాని రిమాం

మిగతా 2 లో

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే...

# తీవ్ర పరిణామాలు

### డీజీపీకి సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తూర్పు గోదావరి జిల్లాలోని నల్లజర్ల మండలంలో గల దూబచర్లగాంధీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన ఘటనను ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖండించారు. ఈ ఘటనపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో శనివారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష చేశారు. నిందితులపై కఠిన చర్యలకు ఆదేశించారు. భారతరత్న అంబేద్కర్‌ను అగౌరవపరిచేలా విగ్రహం పట్ల దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. ఈ ఘటనపై పూర్తి వివరాలను సీఎం చంద్రబాబుకు డీజీపీ తెలిపారు. ఈ ఘటనలో కుట్ర కోణాన్ని వెలికి తీయాల్సిందిగా డీజీపీని ఆదేశించారు. దీనిపై దర్యాప్తు ప్రారంభించినట్లు

మిగతా 2 లో



## తెలంగాణకు అర్థ రూపాయి.. బీహార్ కేమో...

# ఆరు రూపాయలా?

### : రేవంత్ రెడ్డి

కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి

ఉత్తరాది రాష్ట్రాలకు భారీగా నిధులు తిరిగిస్తోందని ఆరోపణ

దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందని ఫైర్




న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** కేంద్రంలోని ఎన్డీయే కూటమి సర్కారు దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి పెద్ద మొత్తంలో పన్నులు చెల్లిస్తోందని, తిరిగి పొందుతున్నది మాత్రం స్వల్పమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూపాయి ఇస్తే, కేంద్రం కేవలం 42 పైసలు మాత్రమే తిరిగిస్తోందని విమర్శించారు. అదే బీహార్ కు మాత్రం రూపాయికి ఏకంగా 6 రూపాయలు తిరిగిస్తోందని చెప్పారు. ఈమేరకు

మిగతా 2 లో

## తెలంగాణను దోచుకోవడానికి కొందరు... సిద్ధంగా ఉన్నారు

### : కేసీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరిఖని నుంచి పాదయాత్రతో కేసీఆర్ ఫాంహౌస్‌కు చేరుకున్నారు. ఫాంహౌస్‌లో పాదయాత్ర చేసిన బృందంతో బీఆర్ఎస్ పార్టీ అధినేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒంటరిగానే మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. బెల్లం ఉన్న

మిగతా 2 లో

## దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు...

# తగ్గకుండా చూడాలి

డీలిమిటేషన్ ప్రక్రియ గురించి మోదీకి జగన్ లేఖ

జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలన్న జగన్

న్యూఢిల్లీ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన నెలకొన్న సంగతి తెలిసిందే. డీలిమిటేషన్ వల్ల ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాలు పెరుగుతాయని, దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. ప్రస్తుత జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేష న్ కారణంగా

మిగతా 2 లో



## గత ప్రభుత్వం వదిలిపెట్టి పోయిన బకాయిలను విడతల వారీగా...

# చెల్లిస్తున్నాం : లోకేష్

- జగన్ పై నారా లోకేష్ మండిపాటు
- విద్యా వ్యవస్థను ధ్వంసం చేశారంటూ ఆగ్రహం
- విద్యా వ్యవస్థను ద్వంసం చేశారంటూ ఆగ్రహం
- మీ పాలనలో రూ.4271 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు
-ఆ బాకీలు తీర్చాల్సిన బాధ్యత మాపై నెట్టారు
- ఇప్పటికే మేం రూ.1388 కోట్లు చెల్లించాం..
- మిగిలన మొత్తాన్ని విడదల వారీగా చెల్లిస్తాం
- రాజకీయాలు వేరు.. ప్రభుత్వం వేరని ఎప్పుడు తెలుసుకుంటారు జగన్..

వెలగపూడి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ పాలనలో అంతా విధ్వంసానికి పాల్పడ్డారన్నారు. మీ బకాయిలు మేమెందుకు

మిగతా 2 లో



## చంద్రబాబే...

# నాకు స్ఫూర్తి

చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమన్న పవన్

ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలన్న డిప్యూటీ సీఎం

కర్నూలు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఏపీ కష్టాల్లో ఉన్న సమయంలో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని... మొత్తం 175 సీట్లలో 164 సీట్లను కట్టబెట్టి ఘన విజయం అందించారని

మిగతా 2 లో



## డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలది...

# రాజకీయం కాదు

### డీ లిమిటేషన్ పై షర్మిల గరం గరం

విజయవాడ, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలది రాజకీయం కాదని.. ప్రజల హక్కుల కోసం చేసే పోరాటమన్నారు ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన శనివారం జరుగుతున్న డీలిమిటేషన్ సదస్సు నేపథ్యంలో ఆమె ఒక లేఖ ద్వారా తన అభిప్రాయాలను వెలిబుచ్చారు..జనాభా ప్రాతిపదికన సీట్లను విభజిస్తే

మిగతా 2 లో



# సంపాదకీయం

## జల్లెడ పట్టి మరీ ఏరేస్తున్నారు...

ఐదు దశాబ్దాలుగా దేశంలో అతి పెద్ద శాంతిభద్రత సమస్యగా కొనసాగిన మావోయిస్టు ఉద్యమం చివరి దశకు చేరుకుందా? అవుననే అనిపిస్తోంది. 2026 మార్చి నాటికి 'మావోయిస్టు రహిత భారత్'గా దేశాన్ని మారుస్తామని గత ఏడాది కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఏ ఉద్దేశంతో ప్రకటించారో తెలియదు కానీ అప్పటినుంచి మావోయిస్టులకు స్థావరంగా ఉన్న బస్తర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోస్టులను ఏరివేస్తున్నారు. గురువారం ఒకే రోజు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాం కేర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను కూడా చనిపోయినట్లు చెబుతున్నారు. గత ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మావోస్టుల ఏరివేత ఉధృతమైంది.ఓ నివేదిక ప్రకారం ఈ ఏడాది జనవరి 22 నాటికి 344 మంది మావోస్టులు మృతి చెందగా ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోనే 283 మంది చనిపోవడం గమనార్హం. ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది చోటు చేసుకున్న అతిపెద్ద ఘటనల్లో తాజా ఎన్‌కౌంటర్ రెండోది. గత ఫిబ్రవరి 9న బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఏడాది మూడు నెలల్లోనే దాదాపు 90 మంది నక్సల్స్ మృతి చెం దినట్లు అంచనా.వీరిలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉన్నారు. 2026 మార్చి చివరినాటికల్లా దేశాన్ని 'మావోయిస్టు రహిత భా రత్'గా మారుస్తామని అమిత్ షా ప్రకటించడం వెనుక పక్కా ప్రణాళిక ఉ న్నట్లు కనిపిస్తోంది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా మావోయిస్టు ఉద్యమం గణనీయంగా బలహీనమయినట్లు అమిత్ షా చెబుతున్నారు.గత ఏడాది కాలంగా బస్తర్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పౌరులు, భద్రతా జవాన్ల మర ణాలు అతి తక్కువగా ఉన్న మాట వాస్తవమే. అదే సమయంలో పెద్ద సం ఖ్యలో మావోయిస్టు కేడర్, నేతలు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. అయినా ఇంకా కొందరు మాత్రం లొంగి పోవడానికి ఇష్టపడడం లేదని, వారు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని అమిత్ షా అనేక సందర్భాల్లో హెచ్చరించారు. ఒకప్పుడు భద్రతా దళాలు అడుగు పెట్టడానికి భయపడే బస్తర్ ప్రాం తంలో మావోయిస్టు ఉద్యమం అంతిమ దశకు చేరుకోవడానికి కారణాలేమిటి? ప్రభుత్వం అనుసరిస్తున్న మూడంచెల వ్యూహమే దీనికి ప్రధాన కారణం.మావోయిస్టుల హింసను అదుపు చేయడానికి కౌంటర్ టెర్రరి జం దళాల ఆపరేషన్‌ను పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు స్థానిక ప్రజలను మావోయిస్టునుంచి దూరం చేయడానికి ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తు న అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం, లొంగిపోయే మావోయిస్టులకు పునరావాసం కల్పించడం ద్వారా వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకు రావడం ఈ వ్యూహంలోని ప్రధాన అంశాలు.ఛత్తీస్‌గఢ్‌లోని బీజే పీ ప్రభుత్వం స్థానిక ప్రజల హక్కులు, భూమి హక్కులను కాపాడడంపై ప్రధానంగా దృష్టిపెట్టడం దీనికి మరింత బలం చేకూరుస్తోంది. 2014 నుంచి ఇప్పటివరకు ఓ వైపు 1700 మందికి పైగా మావోయిస్టులు హతం కాగా, మరోవైపు 6,487 మందిని అరెస్టు చేయడం జరిగింది. 11,413 మంది లొంగిపోయారు. అయితే మావోయిస్టులు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన నేపథ్యంలో ఇంత పెద్ద ఎత్తున ఎన్‌కౌంటర్లు జరగడంపై విమర్శ లు వస్తున్నాయి.ఉద్యమం బలహీనమైనందున మావోయిస్టులతో చర్చలకు ఎందుకు ప్రయత్నించడం లేదన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వం ఇప్పు డు చూపిస్తున్న దూకుడును గమనిస్తే చర్చలకు అవకాశమే లేదని అర్థమవుతుంది. గత పదేళ్లలో మొత్తం 343 మంది మావోయిస్టు నేతలు మృతిచెందారు. ఇదే భద్రతా బలగాలకు వరంగా మా రింది. నక్సల్స్‌ను టార్గెట్‌గా చేసుకుని ఏరివేస్తున్నారు. ఛత్తీస్ గఢ్‌లోని కాంకేర్, నారాయణ్ పూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. బీనగుండా, పురుష్కోడు అటవీ ప్రాంతంలో ఉత్తర బస్తర్ మాడ్ డివిజన్ కమిటీ సభ్యులు ఉన్నారన్న సమాచారంతో బీఎస్‌ఎఫ్, డీఆర్‌జీ సంయుక్త బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా, డీఆర్‌జీ జవాను ఒకరు వీరమరణం పొందారని ఉన్నతాధికారులు తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలతో పాటు భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు రెండు ప్రాంతాల్లో క్యాంపులను ఏర్పాటు చేసుకొని సమావేశం అయ్యారన్న సమాచారంతో పోలీస్ సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. గురువారం ఉదయం బలగాలకు మావోయిస్టులు ఎదురుపడడంతో ఇరువైపుల నుంచి కాల్పులు కొనసాగాయి. గురువారం మధ్యాహ్నం వరకు కొనసాగిన ఎదురుకాల్పుల్లో ఓ చోట 26 మంది, మరో ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు చనిపోయినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. వెల్లడించారు.

## గత ప్రభుత్వం వదిలిపెట్టి పోయిన బకాయిలను...

చెల్లించాలనే విధంగా వైసీపీ పాలన సాగిందాన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను రూ.600 కోట్లు విడుదల చేసిన సందర్భంగా లోకేష్ తన ఎక్స్ ఖాతా ద్వారా జగన్ పాలనను నేడు ఎండగట్టారు.. అన్ని అభివృద్ధి పనులను నిలిపివేశారని, విధ్వంసాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం ప్రవర్తించిన విధంగా తాము ప్రవర్తించడం లేదన్నారు. గత ప్రభుత్వం వదిలిపెట్టి పోయిన బకాయిలను విడతల వారీగా చెల్లిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం శాశ్వతం.. రాజకీయాలు ఎన్నికలకే పరిమితం అని ఇప్పటికైనా తెలుసుకోండి జగన్ రెడ్డి అని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రభుత్వం మారినా.. అభివృద్ధి, సంక్షేమాలు కొనసాగించే ప్రజాస్వామ్య స్ఫూర్తిని మీ విధ్వంసపాలనతో బ్రేక్ చేశారు.. 2019లో అధికారంలోకి వచ్చిన మీరు గత ప్రభుత్వ బకాయిలు మేమెందుకు చెల్లించాలి అంటూ మొండికేశారు.. టీడీపీ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను నిలిపేశారు.. మరికొన్ని ధ్వంసం చేశారు.. ఈ నిరంకుశ మనస్తత్వం ప్రజాస్వామ్యానికి ప్రమాదం.. మేము అధికారంలోకి వచ్చామని మంత్రి పేర్కొన్నారు. ఇక, మా విద్యాశాఖలో మీరు పెట్టి వెళ్లిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.4271 కోట్లు.. ఇవి విడతల వారీ చెల్లిస్తామని మాట ఇచ్చాను.. ఇప్పటికే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.788 కోట్లు విడుదల చేసిన మా ప్రభుత్వం తాజాగా రూ.600 కోట్లు విడుదల చేసిందని అన్నారు. అయితే, త్వరలో మరో రూ.400 కోట్లు విడుదల చేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, మీరు పెట్టిన బకాయిలు ఆర్థిక భారంగా మారినా, చివరి రూపాయి వరకూ బకాయిలు చెల్లించడం, విద్యార్థులు, తల్లిదండ్రులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చేయడమే మా బాధ్యతగా భావిస్తున్నామని లోకేశ్ వెల్లడించారు.

## డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాలది...

దక్షిణాదికి జరిగేది తీరని నష్టమేనని అన్నారు.. ఉత్తరాది ప్రాబల్యం మరింతగా పెరిగి.. సౌత్ రాష్ట్రాల ప్రాధాన్యతతో పనిలేకుండా పోతుందని హెచ్చరించారు.. సొమ్ము సౌత్ ది.. సోకు నార్త్ ది అనే పరిస్థితి ఎదురుకాక తప్పదని పేర్కొన్నారు షర్మిల. జనభా ప్రాతిపదికన డీలిమిటేషన్ పేరుతో లిమిటేషన్ ఫర్ సౌత్‌లా చేస్తామంటే ఊరుకునేది లేదని కేంద్రాన్ని ఆమె హెచ్చరించారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత విధానంతో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే 143 సీట్లకు పెరిగితే.. దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ లాంటి ప్రధాన రాష్ట్రాల్లో పెరిగే సీట్లు 49+41+54 = 144 సీట్లు మాత్రమేనని గణాంకాలతో చెప్పారు.. ఇది కాదా వివక్ష చూపడం అంటే ? యూపీ, బీహార్ రెండు రాష్ట్రాలు కలిపితే 222 సీట్లు పెరిగితే.. సౌత్ మొత్తం తిప్పి కొట్టినా 192 సీట్లకే పరిమితం. ఇది కాదా దక్షిణ భారతంకి జరిగే అన్యాయం ? అంటూ పేర్కొన్నారు షర్మిల. డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు షర్మిల. ఐక్యంగా పోరాటం చేస్తే తప్పా నియంత మోడీకి బుద్ధి రాదని అన్నారు. ఏపీలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు డిలిమిటేషన్ పై మౌనం వహించడం రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్లేనని పేర్కొన్నారు. వారు మాట్లాడకపోవడం ప్రజల హక్కులను కాలరాసినట్లేనన్నారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సైతం నోరు విప్పకపోవడం మోడీకి పరోక్ష మద్దతు అని ఒప్పుకున్నట్లేనన్నారు. డీలిమిటేషన్ పై రాజకీయాలు పక్కన పెట్టి టీడీపీ, జనసేన, వైసీపీలు ఒక్కతాటిపైకి వచ్చి మోదీలో పోరాడాలని పిలుపు ఇచ్చారు.

## చంద్రబాబే...

చెప్పారు. కూటమికి 21 ఎంపీ స్థానాలను కట్టబెట్టారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళుతున్నామని చెప్పారు. రాష్ట్రం బాగుండాలని చంద్రబాబు కోరుకుంటారని... చంద్రబాబే తనకు స్ఫూర్తి అని... ఆయన స్ఫూర్తితోనే తాను పని చేస్తున్నానని తెలిపారు. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరమని... ఆయన 15 ఏళ్లు సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫామ్ పాండ్ నిర్మాణ పనులకు పవన్ భూమిపూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పల్లె పండుగ విజయవంతం కావడానికి చంద్రబాబే కారణమని పవన్ కితాబునిచ్చారు. రాయలసీమలో నీటి కష్టాలు ఎక్కువగా ఉండేవని చెప్పారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమలో లేదని అన్నారు. మే నెలలోపు లక్ష 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని... వర్షాల సమయంలో ఈ కుంటలన్నీ నిండితే ఒక టీఎంసీ నీళ్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్టు రాయలసీమ రతనాలసీమ కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రం బాగుండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని... ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు అప్పగించిన శాఖలన్నింటినీ బలోపేతం చేస్తున్నానని చెప్పారు. ఒకేరోజు 13,326 గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామని అన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మంది ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4 వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని... ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగిందని పవన్ వెల్లడించారు. 100 మందికి పైగా జనాభా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామని చెప్పారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీటితో పాటు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ...

సీఎంకు డీజీపీ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఎంకు వివరించారు. వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా కుట్ర చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు కోరారు. పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే వారిపై నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

**సీఎం చంద్రబాబు సంచలన ట్వీట్.. లైట్లు ఆపేయాలంటూ.. :**

అన్ని జీవరాశులకు భూమే ఏకైక ఇల్లని, దాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భూమిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ చేయగలిగినంత సహాయం చేయాలని ఏపీ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం ఎర్త్ అవర్ సందర్భంగా రాత్రి 8:30 నుంచి 9:30 గంటల వరకూ విద్యుత్ వాడకం ఆపేయాలని చంద్రబాబు సూచించారు. ఇళ్లు, కార్యాలయాలు, వ్యాపార సంస్థలు సహా తదితర చోట్ల లైట్లు, విద్యుత్ ఉపకరణాలు ఆఫ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎర్త్ అవర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లమంది ప్రజలను ఏకం చేస్తోందని, అందరూ కలిసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవం, అలాగే ఎర్త్ అవర్ రెండూ ఒకే రోజు రావడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. మానవ జీవితంలో నీరు, విద్యుత్ శక్తి ఎంతో ముఖ్యమైన మూల స్తంభాలని పేర్కొన్నారు. నీరు, విద్యుత్ శక్తి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ముఖ్యమంత్రి చెప్పారు. వీటి ప్రాముఖ్యతను గుర్తించడం వల్లే నీటి భద్రత, ఇంధన వ్యయ ఆప్టిమైజేషన్ అంశాలను స్వర్ణ ఆంధ్ర-2047 మార్గదర్శక సూత్రాల్లో పొందుపరిచినట్లు చెప్పుకొచ్చారు. వీటిని పొదుపుగా వాడుకోవడం స్థిరమైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుందని ఆకాంక్షించారు. ఈ అంశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని, కానీ సమష్టి కృషి ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి ప్రతి ఒక్కరూ తమ వంతుగా పని చేసినప్పుడు మాత్రమే లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని చెప్పుకొచ్చారు. చిన్న చర్యలే రేపటి పెద్దపెద్ద మార్పులకు దారితీస్తాయని, అంతా కలిసి పని చేస్తే ప్రభావవంతమైన మార్పు తీసుకురాగలుగుతామని అన్నారు. ప్రతి ఒక్కరూ నీరు, విద్యుత్ పొదుపు విషయంలో వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకుని పొదుపుగా వాడాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## బీసీ రిజర్వేషన్ కు కేంద్రం మోకాలడ్డు..

హైదరాబాద్ : లంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై భారతీయ జనతా పార్టీవైఖరి వెల్లడించడంతో సమన్వయం లోపించింది. ఇతర వెనుకబడిన తరగతుల అభ్యున్నతి, సంక్షేమం విషయంలో మొదటి నుంచి సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తున్న కమలదళం.. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించాలా.. లేక వ్యతిరేకించాలా.. ఈ రెండూ కాకుండా మధ్యేమార్గంగా తటస్థంగా ఉండాలా అన్న విషయంపై ఎలాంటి స్పష్టత లేకుండానే అసెంబ్లీలో తీర్మానాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు సమర్థించారు. కానీ ఆ తర్వాతే అసలు కథ మొదలైంది.బీఆర్ఎస్ హయాంలో నాడు అలా..! బీసీ రిజర్వేషన్ల విషయంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీలను బీసీల జాబితాలో చేర్చడాన్ని బీజేపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. జాతీయ నాయకత్వం సైతం తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ ఆ పార్టీ అగ్రనేతల్లో ఒకరైన అమిత్ షా స్వయంగా ప్రకటించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ నేతలు అనేక సందర్భాల్లో వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీల్లో చేర్చడం ద్వారా బీసీలకు దక్కాల్సిన ప్రయోజనాలకు విఘాతం కల్గిస్తున్నారని దుయ్యబట్టారు. బీసీలకు జరిగే ఈ అన్యాయాన్ని తాము సహించబోమంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ జాబితాలో ముస్లింలను తొలగించి ప్రతిపాదనలు పంపిస్తే వాటికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని బీజేపీ నేతలు అప్పట్లో ప్రకటించారు. అయితే ముస్లిం రిజర్వేషన్ల విషయంలో నాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భిన్న వైఖరి అవలంబించడంతో నాటి బీఆర్ఎస్ సర్కారు కేంద్రానికి పంపించిన రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదన అటకెక్కిందితెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కుల గణన జరిపి, బీసీ కులాల లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో ముస్లిం జనాభాలో దాదాపు 80% మందిని బీసీలుగా చూపించడంతో బీజేపీ నేతలు మరోసారి అగ్గిమీద గుగ్గిలమయ్యారు. గతంలో బీఆర్ఎస్, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ కూడా మైనారిటీల మెప్పు కోసం బీసీలకు అన్యాయం చేస్తున్నాయంటూ బండి సంజయ్ వంటి నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం కులగణనతో సరిపెట్టకుండా, ఆ గణాంకాలను ఆధారంగా చేసుకుని బీసీ రిజర్వేషన్ల శాతాన్ని 28-29 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం సైతం చేసింది. విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లోనూ ఈ రిజర్వేషన్ల పెంపు అమలవుతుందని, ఇదొక విప్లవాత్మక నిర్ణయమని ఆ పార్టీ నేతలు ఎక్కడికక్కడ సంబరాలు చేసుకుంటున్నారు. అగ్రవర్ణాలకు చెందిన నేతలైన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీల కోసం ఇంత చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే, తాను బీసీని అని చెప్పుకునే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రిజర్వేషన్ల పెంపును పార్లమెంటులో ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పెట్టాలని కాంగ్రెస్ ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు.భారతీయ జనతా పార్టీ రాజకీయంగా మాత్రమే కాదు.. విధానపరంగానూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. 'మతం' ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ వాదన. రిజర్వేషన్లు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ అసమానతల ఆధారంగా కల్పించారని, సామాజిక అసమానతలకు 'కుల వివక్ష' ఒక కారణమని విశ్లేషిస్తున్నారు. సాంకేతికంగా 'కులం' అన్నదే లేని మతంలో కుల ఆధారిత రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నది కమలదళం నేతల ప్రశ్న. ముస్లింలలో ఆర్థికంగా, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబాటు ఉన్నప్పటికీ.. కుల వివక్ష, సామాజిక అసమానతలు ఉండవని.. అలాంటప్పుడు "కులం" ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదన్నది వారి వాదన. రిజర్వేషన్ల ఫలాలు అందుకోలేని అగ్రవర్ణాల కోసం "ఎకనమికల్లీ వీకర్ సెక్షన్ పేరుతో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలు, రిజర్వేషన్ ఫలాలు అందుకోలేకపోతున్న వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని తమ ప్రభుత్వమే ఇచ్చిందని బీజేపీ నేతలు గుర్తుచేస్తున్నారు. కానీ మైనారిటీ ఓట్ల మెప్పు కోసం ఆ వర్గాలకు చెందినవారిని బీసీల జాబితాలో చేర్చి బీఆర్ఎస్, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు బీసీలకు నిజానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తున్నాయన్నది కమలదళం నేతల వాదన.రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానం విషయంలో బీజేపీ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై ఆ పార్టీ అగ్రనాయకత్వం అసహనం వ్యక్తం చేసింది. పార్టీ వైఖరి ఏంటో తెలుసుకోకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడం తగదని కాస్త గట్టిగా క్లాస్ పీకినట్టు తెలిసింది. కొత్తగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన మల్క కొమురయ్య, అంజి రెడ్డిలను గురువారం ఢిల్లీలో బీజేపీ అగ్రనాయకత్వం దగ్గరకు రాష్ట్ర ముఖ్య నేతలు తీసుకెళ్లారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షులు అమిత్ షాను నేతలు కలిశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అంశం చర్చకు రాగా.. "బీసీ రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మాత్రం అడ్డుకోవాల్సిందే" అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నేతలు బయటికొచ్చిన తర్వాత మీడియాకు వెల్లడించారు.అమిత్ షా స్పందన, బండి సంజయ్ వంటి నేతలు ముందు నుంచీ చేస్తున్న ప్రకటనలను బట్టి చూస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం తీర్మానించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం యథాతథంగా ఆమోదించే ప్రసక్తే లేదని అర్థమవుతోంది. ముస్లింలను బీసీ జాబితా నుంచి తొలగిస్తే తప్ప ఈ తీర్మానానికి సైతం మోక్షం లభించే అవకాశం కనిపించడం లేదు..!

## తెలంగాణకు అర్ధ రూపాయి..

శనివారం చెన్నైలో స్టాలిన్ సర్కారు ఏర్పాటు చేసిన అఖిలపక్ష భేటీలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. పన్నుల చెల్లింపు విషయంలో తెలంగాణతో పాటు తమిళనాడు (రూపాయికి 26 పైసలు), కర్ణాటకకు (రూపాయికి 16 పైసలు) మాత్రమే అందుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. ఉత్తరాది రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్ కు (రూపాయికి రూ. 2.03), మధ్యప్రదేశ్ కు (రూపాయికి రూ.1.73) అందుతున్నాయని తెలిపారు. 'తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిలో రాణిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు చేటు చేస్తాయి' అని రేవంత్ రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ కు తెలంగాణ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ విధానంలో పారదర్శకత లోపించిందని, దీనివల్ల రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం ఏర్పడుతుందని రేవంత్ రెడ్డి చెప్పారు. దీనిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. డీలిమిటేషన్ పేరుతో లోక్ సభ సీట్లు పెంచవద్దని, సీట్ల పెంపుతో సంబంధంలేకుండా అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. 1976 లో కూడా లోక్ సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ జరిపారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఇప్పుడు కూడా ఇదే పద్ధతిని అనుసరించాలని ప్రధాని నరేంద్ర మోదీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు...



పార్లమెంట్ లో దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుందని... అందుకే జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ లేకుండా చూడాలని కోరుతున్నామని లేఖలో జగన్ పేర్కొన్నారు. పార్లమెంట్ లో తీసుకునే నిర్ణయాల్లో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలని జగన్ చెప్పారు. అందుకే దక్షిణాది రాష్ట్రాల ఎంపీ సీట్లు తగ్గకుండా చూడాలని కోరారు. ఏ రాష్ట్రానికి ప్రాతినిధ్యం తగ్గకుండా డీలిమిటేషన్ కసరత్తు జరగాలని కేంద్రాన్ని కోరుతున్నానని చెప్పారు. మరోవైపు డీలిమిటేషన్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో అఖిలపక్ష సమావేశం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జగన్ ఆదేశాల మేరకు ఈ లేఖ సారాంశాన్ని డీఎంకేకు వైవీ సుబ్బారెడ్డి పంపించారు.

## పోసాని కృష్ణమురళి...



ఉండాల్సి ఉంది. సీఐడీ అధికారులు ఒక రోజు ఆయన్ని కస్టడీలోకి తీసుకుని విచారించారు. మరోసారి తమకు విచారణ నిమిత్తం అప్పగించాలని కోర్టును కోరారు. కానీ, ఈ లూపే కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది.

**షరతులతో కూడిన బెయిల్ :**

గుంటూరులోని సీఐడీ కోర్టు పోసానికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల చొప్పున ఇద్దరు వ్యక్తులతోపాటు సొంత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. చార్జిషీటు దాఖలు చేసే వరకు గుంటూరు సీఐడీ రీజినల్ ఆఫీసులో రెండు వారాలకోసారి హాజరు కావాలని షరతు పెట్టింది. పోలీసులు పిలిచినప్పుడు వచ్చి విచారణకు సహకరించాలని ఆదేశించింది. అయితే, పోసానిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యాప్తంగా చాలా చోట్ల కేసులు నమోదు అయి ఉన్నాయి. బెయిల్ మంజూరు అయిన తర్వాత కూడా ఆయన విడుదలపై ఉత్కంఠ నెలకొని ఉండింది. కోర్టు బెయిల్ మంజూరు చేసినా.. ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా? అన్న అనుమానం కూడా ఉండింది. కానీ, ఆ ఉత్కంఠకు తెరపడి, పోసాని విడుదలయ్యారు.

**నెల రోజులుగా పోలీసుల అదుపులో.. :**

పోసాని కృష్ణమురళిపై గతంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. చిత్ర పరిశ్రమపై అసభ్యకరమైన కామెంట్లు చేశాడంటూ ఆయనపై స్థానికులు కేసు పెట్టారు. పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 26వ తేదీన ఆయన్ని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. రాయదుర్గం మైహోం భుజా అపార్ట్‌మెంట్స్‌లో ఉంటున్న ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత ఓబులవారిపల్లెకు తీసుకెళ్లారు. కోర్టులో హాజరుపరిచారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 22 వరకు ఆయన పోలీసుల అదుపులోనే ఉన్నారు.

## తెలంగాణను దోచుకోవడానికి ...

దగ్గరకే ఈగలు వస్తాయని, తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు అదే తెలంగాణ సమస్యల వలయంలో చిక్కుకుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో అధికారం బీఆర్ఎస్‌దే అన్నారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ....
## నియామపక పత్రాలు పంపిణీ



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 22: పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి చేతుల మీదుగా శనివారం పలువురు అంగన్వాడి లకు నియామక పత్రాలను అందజేశారు.ఆ మేరకు వీ.కోట మండలం లోని నారాయణనగర్ అంగన్వాడి టీచర్ గా రాజేశ్వరి,బైరెడ్డిపల్లి మండలం ధర్మపురి అంగన్వాడి హెల్పర్ గా రేణుకలు నియా మకమయ్యారు. దీంతో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సిడిపిఓ అరుణశ్రీ ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యే నియామక పత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, వీ.కోట మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మామిడి తోట లో అధికారికంగా.....
## ఫారం పాండ్ ప్రారంభకార్యక్రమం




వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 22: వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ కొండ క్రింద పల్లి గ్రామంలో రైతు తాయమ్మ మామిడి తోట లో అధికారికంగా ఫారం పాండ్ ప్రారంభించ డం జరిగింది. ఈ కార్యక్రమములో సర్పం చ్ భారతి భర్త చిన్న స్వామి , తెలుగుదేశ పార్టీ సీనియర్ నాయకులు మాజీ అగ్రి కల్చర్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ నియో జకవర్గ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ యూని ట్ ఇంచార్జ్ బి ఎం రవి,బూత్ కమిటీ కన్వీ నర్ చిరంజీవి నాయుడు,సి రాజగోపాల్, ఎన్ శంకరయ్య,క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్ చొక్కా మహేష్,బీసీ నాయకులు జై చంద్ర, బోయుడు,ఫీల్డ్ అసిస్టెంట్ రవి,కామసాని నరసింహారెడ్డి, రఘునాథరెడ్డి, సిరిపి రెడ్డి కేశవులు రెడ్డి, కొండ కింద పల్లి గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## త్రాగునీరు, శానిటేషన్,ఇంటింటి సర్వే పై ....
## సూచనలు ఇస్తున్న జిల్లా పంచాయతీ అధికారి



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 22: వెదురుకుప్పం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటిపన్నులు,త్రాగునీరు, శానిటేషన్,ఇంటింటి సర్వే పై సూచనలు ఇస్తున్న జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు...ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి పురుషోత్తం, పంచాయతీ కార్యదర్సులు,డిజిటల్ అసిస్టెంట్ లు......

## వయోజనులకు.....
## ఆదివారం పరీక్ష నిర్వహణ.

వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 22.: వీకోట ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి మండలం లోని 30 ఎంపీపీ పాఠశాలల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు, వయోజన విద్య ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా, 2025 మార్చి 23వ తేదీ ఆదివారం ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామాల్లోని వయోజనులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అభ్యాసకులకు పరీక్ష సమయాన్ని మూడు గంటలు నిర్వహిస్తామని, కావున వయోజనులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీకోట మండల వెలుగు ఏపిఎం శ్రీమతి లావణ్య తెలియజేసినారు.

## జిల్లాలో టెన్త్ పేపర్ లీక్....

నల్గోండ : నకిరేకల్ పట్టణం కడపర్తి రోడ్ లోని ఎస్ఎల్ బీసీ బాలుర గురుకుల పాఠశాల సెంటర్ లో తెలుగు పేపర్ లీక్ కలకలం రేపింది. విద్యాశాఖ,పోలీసుల నిర్లక్ష్యం బయటపడింది. శుక్రవారం ఉదయం విద్యార్థులకు ప్రశ్నా పత్రం ఇచ్చిన 10 సెకన్ ల వ్యవధిలోనే సోషల్ మీడియాలో ప్రశ్నాపత్రం చక్కర్లు కొట్టింది. పేపర్ లీక్ వ్యవహారంలో విద్యాశాఖ అధికారుల ప్రమేయం విద్యార్ధి సంఘాలు పై అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. విషయం బయటకు పొక్కకుండా అధికారులు జాగ్రత్త పడ్డారు. గుట్టు చప్పుడు కాకుండా విచారణ చేపట్టారు. ఎగ్జామ్ సెంటర్ లోకి మొబైల్ ఎలా వెళ్లిందనే దానిపై ఆరా తీస్తున్నారు. ఎగ్జామ్ సెంటర్ నుంచి వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రం బయటకు వచ్చింది. క్షణాల్లో సదరు ఎగ్జామ్ సెంటర్ కు జీరాక్స్ ద్వారా ఆన్సర్ షీట్స్ అందించారన్న ఆరోపణలు వచ్చాయి. ప్రైవేట్ స్కూల్స్ తో విద్యాశాఖ అధికారులు కుమ్మక్కైనట్టు విద్యార్ధి సంఘాల ఆరోపణ.

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో.....
## కోలాహలంగా సాంప్రదాయ దినోత్సవ కార్యక్రమం






కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి22: కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలోభారతీయ సంస్కృతి సంప్రదాయాల విలువను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతో శని వారం రోజున సాంప్రదాయ దినోత్సవం (ఎత్నిక్ డే) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి సి ఎన్ విద్యసంస్థల అధినేత బి.సి. నాగరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సాంప్ర దాయ దినోత్సవం అనేది సంస్కృతులు, సంప్రదాయాల వైవిధ్యం కోసం జరుపుకునే రోజు అని. ఇది యువతరానికి వారి స్వంత సంస్కృతి,చరిత్ర పట్ల ప్రేమ,గౌరవాన్ని పున రుద్ధరించడానికి వీలు కల్పిస్తుంది అని తెలి పారు. మనదేశం లోని విభిన్న జాతులను ప్రతిబింబించేలా అనేక దృక్పథాలు, జీవన శైలి,సంప్రదాయాలను కలిపి ఉంచే భిన్న త్వంలో ఏకత్వాన్ని వ్యక్తీకరించడానికి ఇది ఒక సందర్భ మని తెలిపారు.కళాశాల వైస్ చైర్మన్ డా.ఎన్.సునీల్ రాజ్ మాట్లాడుతూ ఎత్నిక్ డే వివిధ ప్రాంతాల చారిత్రక వార సత్వం,నాగరికత,కళలు సంస్కృతి పై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి, వాటిని పరిరక్షిం చడానికి,వారి సాంప్రదా య,సాంస్కృ తిక మూలాలతో తిరిగి అను సంధా నించడానికి సహాయపడుతుందిని, అనాదిగా ఆచరించి,చివరికి మరచి పోయి న ఆచారాలు శనివారం రోజున స్నేహితు లతోకలసి పంచుకోవడానికి కలిగిన సంద ర్భమని తెలిపారు.రోజూ కళాశాలకు ఆధు నిక దుస్తుల్లో వచ్చే విద్యార్థిని విద్యార్థిను లు, ఈ రోజు సంప్రదాయ దుస్తులు ధరించి వచ్చారు.విద్యార్థిని విద్యార్థు లందరూ విభిన్న సంస్కృతులు ప్రతిబింబించేలా వస్త్రధారణతో కనువిందు చేశారు. విద్యా ర్థులు లుంగీలు, పంచెలతో అలరించగా, విద్యార్థినులు చీరకట్టుతో ఆకట్టుకున్నారు. ఈ వేడుకలో మెహిందీ, వంటలు, రంగవల్లి పోటీలు నిర్వహించారు. అందరూ ఈ పోటీ ల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన క్యాట్వాక్, నృత్యాలు, ఫోటో సెషన్లు, సెల్ఫీలతో కళాశాల ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది. ఈ కార్య క్రమములో కళాశాల సీఈఓ ఎన్.సాగర్ రాజ్,వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్.భాస్కరన్, వివిధ విభాగాధి పతులు,అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్నారు.

## కుప్పం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంప్ ను .....
## పరిశీలించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 22: కుప్పం నియోజకవర్గంలోని దివ్యాంగుల సౌకర్యార్థం, కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, చిత్తూరు జిల్లా ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు సూచనల మేరకు, కుప్పం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు కడా ఆధ్వర్యంలో పీడి వికాస్ మరమ్మత్ పర్యవేక్షణలో, పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు సంబంధిత ప్రభుత్వ అధికారులు, ఇబ్బందితో కలిసి నిర్వహిస్తున్న మెగా సదరం క్యాంపు రెండవ రోజు శనివారం నాడు నిర్వహించిన సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు,పాల్గొని, పర్యవేక్షించిన సందర్భంగా కుప్పం పురపాలక సంఘం టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు బెండనకుప్పం బాబు, రాజారామ్, మంజునాథ్, నాయకులు మాజీ ఎంపీటీసీ కృష్ణన్,




ఆర్ముగం, సోము, జాకీర్, కదిరిప్ప, ప్రమోద్, బాలాజీ, లయన్స్ క్లబ్ సభ్యులు, మహేష్ , కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, మరియు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించడం జరిగింది.

## ఎమ్మెల్యేను సన్మానించిన ......
## మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మునిరాజు



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 22: పలమనేరు శాసనసభ్యులు అమర నాథ రెడ్డిని శనివారం పలువురు కలసి ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలియజే శారు. పలమనేరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా న్యాయవాది ముని రాజులు మంగళవారం నియమితులై మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. తనకు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా అవకాశం కల్పించి సహకరించిన స్థానిక శాసన సభ్యు లు అమరనాథ రెడ్డిని న్యాయవాది ముని రాజులు తన అనుచరులతో కలసి ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలసిశాలువా కప్పి గజమాలతో సన్మానించారు. తనపై ఏ నమ్మకంతో పదవిని కట్ట బెట్టారో ఆ నమ్మకాన్ని నిల బెట్టుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మునిరాజు పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కౌన్సిల్ కు మరియు కమిషనర్ కు సైతం ఆయన ధన్యవాదాలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదు లు రవి,సుబ్బరామయ్య,బాబు రెడ్డి, చంద్ర శేఖర్,తిప్పారెడ్డి,మునెప్ప,సురేష్,గోపి తది తరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యేకు ఎం ఆర్ పి ఎస్ నాయకుల సన్మానం అదేవిధంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయ కులు ఎమ్మెల్యే అమర్ ను కలిసి సన్మానిం చారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ఆయన్ను వారు సన్మా నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఈ అంశంతోఅదిమరోసారి రుజువైందం టూ వారు కితాభిచ్చారు. పలమనేరు నియోజకవర్గ నాయకులు తో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## వాల్మీకి సంఘం వారిచే లాయర్ ఎల్.భాస్కర్ కు సత్కారం

పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 22: పలమనేరు న్యాయవాదుల సంఘం అధ్య క్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్.భాస్కర్ ను, పలమనేరులో వారి కార్యాలయంలో వాల్మీకి సంఘంనాయకులు ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడు తూ.. ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టా లని, కాలేజీ రోజుల్లోనే, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి లో భాగస్వాముడై, అనేక కార్యక్రమాలు చేశారని, ఆంధ్రప్రదేశ్ లోనే గాక, తెలంగాణ, తమిళనాడు ఢిల్లీ, హైద రాబాద్ లాంటి ప్రాంతాల్లో విఆర్పిఎస్ గొంతుకు వినిపించారని, ఆనాటి రక్షణ మంత్రి భూటాసింగును కూడా మీటింగ్ కు పిలిచి, ఆయన ముందు తమ గొంతుక వినిపించాడని,చాలా మంది ఉన్న పలమనేరు బార్ అసోసియేషన్ లో, ఎల్. భాస్కర్ ను, ఈ పదవి వరించడం వెనుక ఆయన కృషి, సామరస్య ధోరణి, కలుపు గోలుతనం ఉండబట్టే , శనివారం రోజు ఈ పదవి వచ్చిందని, ఈ సందర్భంగా వాల్మీకి సంఘ నాయకులు ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు.ఈ సందర్భంగా ఎల్ భాస్కర్ మాట్లాడు తూ...నాపై ఇంత అభిమానం చూపిస్తున్న వారందరికీ ధన్యవాదాలు చెబుతున్నానని, నా శక్తివంచన లేకుండా బార్ అసోసియేషన్ అభివృద్ధితోపాటు, సేవా కార్యక్రమా ల్లో ముందు ఉంటానని ఈ సందర్భంగా ఎల్. భాస్కర్ తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు విఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపా ధ్యక్షులు అద్దాల నాగరాజు, మాజీ సర్పం చులు ఓ.గంగప్ప,చలపతి,డాక్టర్ సుబ్ర మణ్యం, మాడి శంకరప్ప, పొట్టగానిపల్లి నగేష్, ముత్తుకూరు సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ టీచర్ రెడ్డెప్ప, ముదరంపల్లి గణపతి, గంగవరం బాలాజీ, దామోదర్, మార్జెపల్లి రెడ్డెప్ప, టి. ఎన్. బాలాజీ, రొంటకుంట్ల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.




## కనుమ నాయన పల్లి గ్రామములో......
## త్రాగునీటి బోరు ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్మన్.



వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 22: వీకోట మండలంలోని కొంగాటం , పంచాయతీ కనుమ నాయన పల్లి గ్రామంలో ఇటీవల మండల పరిషత్ నిధుల నుండి త్రవ్వించిన బోరుబావికి, జిల్లా పరిషత్ నిధుల నుండి బోరు మోటారు, పంపు, పైపులు, స్టార్టరు వగైరాలు మంజూరు చేసి వెంటనే పనులను ప్రారంభింపజేసి గ్రామస్తులకు జిల్లా పరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు పూజ చేసి బోరు మోటర్ స్విచ్ ఆన్ చేసి గ్రామస్తులకు త్రాగునీరు అందించడమైనది. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ అనిత జయరామిరెడ్డి ఎంపీటీసీ కమల్ వార్డు మెంబర్ మనీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన.....
## టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి22: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ఎన్ ముని చంద్రా రెడ్డి, ఇన్నామ్ కొత్తూరు గ్రామ కమిటి అధ్యక్షులు పి.ధర్మారెడ్డి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏ.పి. ఓ ఇందు,ఫీల్డ్ అసిస్టెంట్ దనమ్మ మరియు ఉపాధి హామీ గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## చెక్కునత్తం పంచాయతీ అడవి ములకలపల్లి లో.....
## ఫారం పౌండ్ పనులను ప్రారంభించిన చెక్కునత్తం మణి



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,మార్చి 22: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు శనివారం రోజు కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ అడవి ములకలపల్లి గ్రామం లో వరల్డ్ వాటర్ డే లో భాగంగా ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం లో రైతులకు నీటి నిల్వ కుంట (ఫామ్ ఫాండ్ )త్రవ్వకానికి భూమి పూజ చేసిన రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి,నాయకులు మునిరత్నం, తిమ్మప్ప, రాము ఏపీవో జ్యోతి,ఫీల్డ్ అసిస్టెంట్ వినోద్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులను చులకనగా.....
## చూడొద్దు అంటున్న ధర్మచందు.


తిరుపతి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 22: పోలీసులను చులకనగా చూడొద్దు అంటున్న స్పెషల్ పోలీస్ స్టేట్ సెక్రటరీ ధర్మచందు. తిరుపతి సిటీలోనే కాకుండా బయట సిటీల్లో కూడా పోలీసులు బండి ఆపారు అంటే ఎందుకోసం ఆపారు ఏంటి అని తెలుసుకోకుండా మాకు మీ కన్న పై ఆఫీసర్లు తెలుసు అంటూ పోలీసులను చులకనగా మాట్లాడుతూ ఉన్నారు. కాబట్టి అలా చేయకండి అంటున్న ధర్మచందు. ముఖ్యంగా యువత గంజాయి మత్తులో చాలా అక్రమాలకు పాల్పడుతున్నారని యువత అంతా మంచిగా చదువుకొని అధికారులు కు కానీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా ధర్మచందు మన తిరుపతి ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు.



## చెరువుల తవ్వకాలకు బ్రేక్...

కాకినాడ : ఒకప్పుడు ఆహ్లాదకరమైన సువిశాల సాగర తీరం ఉండేది. సునామీ, తుపాన్ల వంటి విపత్తుల నుంచి కాపాడేలా ఇసుక తెన్నెలు పుష్కలంగా కనపడేవి. కానీ ఇప్పుడు కనుచూపు మేరలో చెరువులే కనిపిస్తున్నాయి. తీరం వెంబడి పచ్చని గోడలా సరుగుడు తోటలతో గ్రీన్ బెల్ట్ ఉండేది. కానీ ఇప్పుడు మొత్తం ఆక్వా కాలుష్యంతో నిండిపోయింది. ఏకంగా సముద్రానికి ఆనుకుని మరీ చెరువులు తవ్వేయడం ఆందోళనకరంగా మారింది. ఈ అక్రమ కార్యకలాపాల వల్లనే సముద్రకోతకు గురి అవుతోంది. సీఆర్‌జడ్ పరిధి నానాటికీ ముందుకు చొచ్చుకు వచ్చే పరిస్థితి ఉత్పన్నమైంది. విచిత్రమేంటంటే సీఆర్‌జడ్ పరిధిలోకి వచ్చే ఈ ఆక్వా చెరువులకు ఎటువంటి అనుమతులు లేవు. అయినా ప్రభుత్వం అందించే సబ్సిడీ విద్యుత్తు సరఫరా పుష్కలంగా లభిస్తోంది. ఆక్వా చెరువుల దందాపై కొందరు జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో గ్రీన్ ట్రైబ్యునల్ సభ్యులు అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండల పరిధిలోని అంతర్వేదిలో పర్యటించారు. స్వయంగా అక్కడ జరిగే అక్రమాలను సభ్యులు పరిశీలించారు. తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తీరం వెంబడి అక్రమంగా తవ్వేసిన ఆక్వా చెరువులను ధ్వంసం చేసి పూడ్చాలని ఆదేశించారు. లేకుంటే స్థానిక అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పందించిన జిల్లా యంత్రాంగం ఆదిశగా చర్యలకు ఉపక్రమించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అంతర్వేది నుంచి తుని మండలం అద్దరిపేట వరకు సముద్ర తీరం విస్తరించి ఉంది. ఇందులో అంబేద్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా విస్తరించి ఉన్న సముద్రతీరం వెంబడి విచ్చలవిడిగా చెరువులు తవ్వకాలు చేసి ఆక్వాసాగు చేస్తున్నారు. ప్రధానంగా అంతర్వేది గ్రామ పరిధిలో తీరప్రాంతం మొత్తం ఆక్వాసాగుగా మారిపోయింది. ఈ చర్యల వల్ల భారీగా తీరం కోతకు గురవుతోంది. ఈ అక్రమ ఆక్వా చెరువులపై జిల్లా అధికారులకు ఎన్నోసార్లు ప్రజలు ఫిర్యాదు చేశారు. చెరువులు ధ్వంసం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రయోజం లేకపోవడంతో రాజోలు ప్రాంతానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ యనుమల రాజా గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేశారు. హైకోర్టును కూడా ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ట్రైబ్యునల్ క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్ బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించింది. అంతర్వేది సముద్ర తీరం మొత్తం ఆక్వాపరం కావడంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఇప్పుడు తాజాగా జిల్లా కలెక్టరు, ఎస్పీలకు ఆక్వాచెరువులను ధ్వంసం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు తక్షణ చర్యలకు ఉపక్రమించారు. అయితే కొందరు దీనిని అడ్డుకోవడంతో అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో చెరువుల ధ్వంసం చేస్తున్నారు. అంతర్వేది సముద్రతీర ప్రాంతంలోనే కాకుండా అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల పరిధిలోని తీరం వెంబడి ఉన్న ఆక్వాచెరువులు ధ్వసం చేయాలని డిమాండ్ వినిపిస్తోంది. కోనసీమవ్యాప్తంగా సఖినేటిపల్లితోపాటు మలికిపురం, మామిడికుదురు, అల్లవరం, కాట్రేనికోన, ముమ్మిడివరం, ఐ.పోలవరం, తాళ్లరేవు మండలాల పరిధిలో తీరానికి ఆనుకుని ఉన్న అక్రమ ఆక్వాచెరువులు ధ్వంసం చేయాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు..

### పోసాని చుట్టూ...
## కేసుల వలయం



గుంటూరు : పోసాని కృష్ణమురళికి సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ఆయనను ఓ రోజు కస్టడీకి తీసుకుని విచారించారు. బెయిల్ పిటిషన్ దాఖలు చేయడంతో విచారణ జరిపిన కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మార్ఫింగ్ ఫోటోలు చూపించి చంద్రబాబు,లోకేష్, పవన్ లను దూషించిన వ్యవహారంపై ఆయనపై ఓ టీడీపీ నాయకుడు కేసు పెట్టారు. సమాజంలో వర్గాల మధ్య ద్వేషాన్ని పెంచి అల్లర్లు చెలరేగే కుట్ర చేశాడన్న కారణంగా ఆయనను అరెస్టు చేశారు. ఇప్పటికే ఆయనపై ఇతర కేసులు చాలా ఉన్నాయి. వాటిలో ఆయనకు బెయిల్ మంజూరు అయింది. ఇక కర్నూలు జైలు నుంచి విడుదల అవుతారు అనుకున్న సమయంలో సీఐడీ పోలీసులు పీటీ వారెంట్ పై అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సీఐడీ కోర్టులో హాజరుర పరిచినప్పుడు 70 ఏళ్ల వయసులో తనను అనేక ప్రాంతాల్లో తిప్పుతున్నారని... అసలు ఎన్ని కేసులు ఉన్నాయో చెప్పడంలేదని వాపోయారు. అన్యాయంగా వాదనలు వినిపిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు తనకు లైడిటెక్టర్ పరీక్షలు నిర్వహించాలని కోర్టుకు విన్నవించుకున్నారు. తనకు ఆరోగ్యం సరిగా లేదని ఇప్పటికే రెండుసార్లు స్టంట్లు వేశారని గొంతు చికిత్స కూడా జరిగిందని ఆరోగ్యం సహకరించడం లేదని పోసాని న్యాయమూర్తికి చెప్పుకున్నారు. తాను తప్పు చేసినట్టు తేలితే నరికేయాలని కోరారు. రెండు రోజుల్లో బెయిల్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటాన్నారు. పోసానిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 30కిపైగా ఫిర్యాదులు వచ్చాయి. అందులో 17 కేసులు నమోదు అయ్యాయి. ఫిబ్రవరి 26న అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పీఎస్‌లో నమోదైన కేసులో ఆయన అరెస్ట్ చేశారు. అప్పట్నుంచి రాష్ట్రంలోని పలు పోలీస్ స్టేషన్లకు తిరుగుతూనే ఉన్నారు. ఇంకా పోసానిపై ఇంకా అనేక చోట్ల కేసులు నమోద అయి ఉన్నందున ఆయనను ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో అదుపులోకి తీసుకుంటారా లేకపోతే విడుదలవుతారా అన్న ఉత్కంఠ ఏర్పడింది. ఏ పోలీస్ స్టేషన్ నుంచీ ఎవరూ పీటీ వారంట్ తో రాకపోతే శనివారం ఉదయం పోసాని విడుదలయ్యే అవకాశం ఉంది. పోసాని కృష్ణమురళి వైసీపీలో అత్యంత అసభ్యంగా మాట్లాడే నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. గతంలో ఆయనపై కోర్టులు కూడా కేసులు పెట్టాలని ఆదేశించాయి. నారా లోకేష్ మంగళగిరి కోర్టులో ప్రైవేటు పిటిషన్ కూడా దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఆయన అదే భాషను కొనసాగించారు. అయితే పలు చోట్ల కేసులు నమోదు కావడంతో తూచ్ అన్నారు. తనకు ఇక రాజకీయాలతో సంబంధం లేదని ప్రకటించారు . ఆ తర్వాత సైలెంట్ అయ్యారు. కానీ పోలీసులు మాత్రం ఆయనను వదిలి పెట్టలేదు. ఇంకా ఆయన చుట్టూకేసుల వలయం ఉందని భావిస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా ఏకగ్రీవ తీర్మానం
### చేసినందుకు ఎన్ డి ఏ కూటమి అభినందనలు



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 22: అన్నమయ్య జిల్లా పీలేరు ఎస్సీ వర్గీకరణ పై అధ్యయనానికి నియమించిన ఏక సభ్య కమిషన్ నివేదికను రాష్ట్ర క్యాబి నెట్,రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనీయమని ఎం ఎస్ పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకె విశ్వనాథ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ మాదిగలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గం ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి కె.వి పల్లి మండలం ఎంఆర్పి ఎస్ ఇంచార్జ్ సందిపోగల రాము, ఎం ఎస్ పి ఇన్చార్జి దొడ్డి వెంకటా చలపతి, కె.వి పల్లి మండలం ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నాయకత్వం సమన్వయం తో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా డాక్టర్ వైకె విశ్వనాథ మాదిగ, విశిష్ట అతిథి లుగా దుద్దు రామకృష్ణ మాదిగలు హాజరై ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ పి నాయ కులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాది చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ క్యాబినెట్ తీర్మానం, మరియు రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మా నానికి అంగీకరించిన మాల, మాదిగ మంత్రులు, ఎమ్మెల్యేలు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 59 ఎస్సీ ఉపకులాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం రిజర్వేషన్ ను న్యాయబద్ధంగా కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని విద్యా, ఉద్యోగ, సంక్షేమ రంగాల్లో అమలు చేయడం హర్షనీయమన్నారు. అసెంబ్లీ తీర్మానాన్ని వెంటనే జాతీయ ఎస్సీ కమిషన్ అనుమతికి పంపాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ రిపోర్ట్ వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ళ నుండి సుదీర్ఘ పోరాటం చేసి మాదిగ, ఉపకులాల ప్రజలను విజయ తీరాలకు చేర్చిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారికి యావత్ మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు,ఎం ఎస్ పి పీలేరు నియోజక వర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, కో ఇన్చా ర్జులు ముల్లంగి రెడ్డప్ప, అమరాల వెంకట రమణ,ఎం ఆర్ పి ఎస్ కె.వి పల్లి మండలం ఇంచార్జ్ సంది పోగుల రాము, ఎంఎస్ పి సీనియర్ నాయకులు కెవీ పల్లి మండల ఇన్చార్జి దొడ్డి వెంకటాచలపతి ,ఎం ఈ ఎఫ్ నాయకులు మల్లారపు అంజి,దొడ్డి శ్రీరాములు, సంగీతం రవిశ్వర, అమృతపురి వీరాంజినేయులు, ఆనంద,ఎం ఆర్ పి ఎస్ యువసేన నాయకులు రాజేష్, రెడ్డి కుమార్ నరసింహ,ఎం ఎస్ పి నాయకులు ఆదినారాయణ, వెంకటరమణ, ఎం ఆర్ పి ఎస్ నాయకులు ప్రణీత్, అంజి, అర్జున, వాల్మీకిపురం మండల అధ్యక్షులు గంతా బాలకృష్ణ,పీలేరు మండలం ఇన్చార్జి చరణ్ కుమార్, రాము, గంగాధర, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధ్యతలకు మెరుగైన వైద్యం అందించండి..

### ఎమ్మెల్యే డాక్టర్ థామస్
### గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మాటల మనిషి కాదు చేతల మనిషి...
### ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అసెంబ్లీ ఎఫెక్ట్ తో సకాలంలో అంబులెన్స్ సేవలు



ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 22: చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు నియోజ కవర్గంలో రోడ్డు ప్రమాదాలు జరిగే గంటల తరబడి అంబులెన్స్ రావడం లేదు దీనితో పలు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని అసెంబ్లీలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడారు.. అసెంబ్లీ ఎఫెక్ట్తో శుక్రవారం పొదలపల్లి వద్ద ట్రాక్టర్ బోల్తా పడి సుమారు 30 మంది గాయాలయ్యారు ఈ సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్ జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు వెంటనే ఎస్ఆర్ పురానికి 6 అంబులెన్సను పంపించడం జరిగింది ఈ ఆరు అంబులెన్స్ ద్వారా సకాలంలో గాయపడిన వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ కు జిల్లా వైద్యాధికారులకు తెలియజేశారు అలాగే చిత్తూర్ ప్రభుత్వ ఆసుపత్రిల చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారికి ఓదార్చారు వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్యాధికారికి తెలియజేశారు అలాగే శనివారం ఉదయం ఎస్ఆర్ పురం మండలం సికె పురం వద్ద కారు రెండు స్కూటర్లో ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలయింది ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్ గాయపడిన మహిళా పోలీసును అలాగే గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలియజేశారు అలాగే మెరుగైన వైద్యం కోసం తిరుపతి నారాయణత్రి ఆసుపత్రికి తరలించారు తిరుపతి నారాయణాద్రి హాస్పిటల్స్ చైర్మన్ తో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.

## హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే చర్యలు తీసుకుంటాం...

### ప్రయాణికులు చట్టాన్ని ఉల్లంఘించి ప్రయాణిస్తే కేసులు నమోదు చేస్తాం : ఎస్ఐ సుమన్


ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, మార్చి 22: హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్ఆర్ పురం ఎస్సై సుమన్ అన్నారు శనివారం ఎస్ఆర్పురం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై సుమన్ మాట్లాడుతూ. ఎస్ఆర్ పురం మండల పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురై ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతుంది. ఈ నిరంతర ఘటనలు బాధిత కుటుంబాలతో పాటు అధికారులను సైతం కలచి వేస్తోందన్నారు. ప్రయాణికులు సురక్షితంగా ప్రయాణించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. థామస్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు.. పోలీసు, రవాణాశాఖల్లో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉల్లంఘిస్తే.. ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, ప్రయాణికుల సురక్షిత ప్రయాణమే మాకు ముఖ్యం అన్నారు. అలా కాదని చట్టాన్ని ఉల్లంఘించే ప్రయాణిస్తే.. వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఇక నుండి రహదారులపై స్కూటర్ పై ప్రయాణించాలంటే.. హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ఇద్దరు వ్యక్తులకు పైగా ప్రయాణించరాదని ఆయన సూచించారు. కారులో ప్రయాణించే వారు డ్రైవర్ తో పాటు ప్రయాణికులు కూడా తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి నియంత్రణ వేగంతో మాత్రమే ప్రయాణించాలని సూచించారు. లకేజీ ఆటో, టాటా ఏస్ తదితర వాహనా ల్లో పరిమితికి మించి అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తే.. వారిపై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోను న్నట్లు ఆయన హెచ్చరించారు.



## ఆత్రేయపురం పూతరేకులకు కల్తీ నెయ్యి..?

అమలాపురం : స్వీట్లలో ఆత్రేయపురం పూతరేకులకున్న పేరు అంతా ఇంతా కాదు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఇష్టంగా తినే మిఠాయి. నోట్లో పెట్టుకుంటే ఇట్టే కరిగిపోయే పూతరేకులంటే చాలా మందికి మక్కువ. దేశ విదేశాలకు కూగా ఎగుమతి అవుతోన్న ఆత్రేయపురం పూతరేకుల బ్రాండ్‌కు భౌగోళిక గుర్తింపు కూడా దక్కింది. అంతటి పేరున్న ఈ పూతరేకుల్లో కల్తీ రేకులు కూడా చేరుతున్నాయి. పూతరేకుల్లో కల్తీ అనేది కేవలం ఆరోపణలే కాదు. అధికారులు తనిఖీలు చేసి సేకరించిన శాంపిల్స్‌లో కీలకాంశాలు వెలుగు చూశాయి. వీటి తయారీలో వాడిన పదార్థాల్లో కల్తీ అవశేషాలు ఉన్నట్లు పరీక్షల్లో బహిర్గతమైంది. దీంతో ఆత్రేయపురం పూతరేకులంటే ఇష్టపడే స్వీట్ ప్రియులు పూతరేకులు తినాలంటే ముందు వెనుక ఆలోచించే పరిస్థితి వచ్చింది. జరిగిన నష్టాన్ని గ్రహించిన ఆత్రేయపురం పూతరేకుల తయారీ అసోసియేషన్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పెద్దలు ఇటువంటి అపకీర్తికి కారణమైన వారిని అసోసియేషన్ నుంచి తొలగిస్తామని హెచ్చరించింది. ఆత్రేయపురం పూతరేకుల్లో కల్తీ పదార్థాలు వాడుతున్నారనే ఆరోపణలతో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఫిబ్రవరి 17న నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. ముడిసరకు అమ్మే దుకాణాల్లో, పాలకోవా తయారీ కేంద్రాల్లో లోకల్‌గా తయారు చేసిన నెయ్యి స్వాధీనం చేసుకున్నారు. దీంతో పూతరేకుల దుకాణాల వద్ద తనిఖీలు చేసి నమూనాలను సేకరించారు. ఇలా సేకరించిన నమూనాలను ల్యాబ్‌కు పంపిస్తేనే కల్తీనా కాదా అనేది నిర్ధారించగలమని అధికారి శ్రీనివాస్ అప్పట్లో చెప్పారు. వాటిని హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించారు. ఇప్పుడు ఆ రిపోర్టులు వచ్చాయి. ఆత్రేయపురంలో సేకరించిన శాంపిల్స్‌లో మూడింటి నమూనాల్లో కల్తీ జరిగినట్లు గుర్తించినట్లు ఆహార భద్రతా అధికారి బి.శ్రీనివాస్ తెలిపారు. ఆత్రేయ డ్రైఫ్రూట్స్ అండ్ నెయ్యి విక్రయదారుడు, శివపార్వతి పాలకోవా, పూతరేకుల తయారీదారులు, షణ్ముక డిస్పోజల్ ముడిసరకు అమ్మకందారుడి నుంచి సేకరించిన శాంపిల్స్‌లో కల్తీ జరిగినట్లు తేలింది.

### విశాఖపట్టణం కోసం...
## మాస్టర్ ప్లాన్



విశాఖపట్టణం : విశాఖపట్నం.. వేగంగా అభివృద్ధి చెందే నగరం. అందుకే ప్రభుత్వం వైజాగ్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. తాజాగా మంత్రి నారాయణ విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. 4 నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్టు స్పష్టం చేశారు. నాలుగు నెలల్లో విశాఖపట్నం మహా నగరపాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని.. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై సచివాలయంలో ఆయన అధికారులు, విశాఖపట్నం ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

’మే నెలాఖరులోగా విశాఖపట్నం మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించాం. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించాం. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం. విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించాం. టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయి. విశాఖలో 600కు పైగా టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించాం. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు చేస్తాం. వైసీపీ హయాంలో మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగింది’ మంత్రి నారాయణ ఆరోపించారు.

6 ముఖ్యమైన అంశాలు..

1.విశాఖపట్నం అభివృద్ధికి వీఎంఆర్‌డీఏ కొత్త విజన్‌ను రూపొందించింది.

2.విశాఖపట్నంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నారు.

3.విశాఖపట్నం, విజయనగరం జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల అసెంబ్లీలో రోడ్ల అభివృద్ధి గురించి ప్రశ్నలు వేశారు.

4.విశాఖపట్నం మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు జరిగాయని, 4 నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

5.విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) రూపొందించి, అమలు చేస్తున్న మాస్టర్ ప్లాన్-2041పై కొత్త ప్రభుత్వం దృష్టిసారించింది.

6.విశాఖపట్నం, భీమునిపట్నం, భోగాపురం, విజయనగరం, అనకాపల్లి, అచ్యుతాపురం తదితర ప్రాంతాల్లో వందలాది ఎకరాలు కొనుగోలు చేసిన వైసీపీ నేతలు వాటికి భవిష్యత్తులో మేలు జరిగేలా మాస్టర్ ప్లాన్‌ను మార్చుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

విశాఖ అభివృద్ధికి ఏం చేయాలి..

మెరుగైన రహదారులు, వంతెనలు, ప్రజా రవాణా వ్యవస్థను నిర్మించాలి. నీటి సరఫరా, మురుగునీటి పారుదల, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచాలి. విమానాశ్రయం, ఓడరేవులను విస్తరించాలి. ఐటీ, ఫార్మాస్యూటికల్స్, పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలి. విశాఖపట్నాన్ని ఒక ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలి.

ప్రోత్సాహం ఇవ్వాలి..

విశాఖపట్నం సహజ అందాలను, చారిత్రక ప్రదేశాలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. పర్యాటకుల కోసం మెరుగైన వసతి, రవాణా సౌకర్యాలు కల్పించాలి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలి. కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలి. చెట్లు నాటడం, పచ్చదనాన్ని పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. అప్పుడు విశాఖ తొందరగా అభివృద్ధి చెందుతుందని నిపుణులు చెబుతున్నారు.

## ఆపరేష్ గరుడ...

కడప : ఏపీలో మెడికల్ షాపులపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులపై దాడులు జరుగుతున్నాయి. మెడికల్ షాపులతో పాటు ఏజెన్సీలపైనా దాడులు కొనసాగిస్తున్నారు. ఈగల్ టీమ్, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్, లోకల్ పోలీసులతో పాటు డ్రగ్ కంట్రోల్ బృందాలు సంయుక్తంగా సోదాలు చేపడుతున్నారు. దాదాపు 100 బృందాలు ఏపీ వ్యాప్తంగా తనిఖీలు, దాడులు చేస్తున్నాయి. విజయవాడ, నెల్లూరు, శ్రీకాకుళం, శ్రీసత్యసాయి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లోనూ ఈ దాడులు కొనసాగుతున్నాయి. ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం, కడప, ఒంగోలు, విజయవాడల్లో విజిలెన్స్, ఈగల్, డ్రగ్ అధికారులు సోదాలు నిర్వహించారు. దాదాపు 100కు పైగా బృందాలతో మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్న మెడికల్ షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. డ్రగ్స్‌కు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా.. 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచించారు. ఆపరేషన్ గరుడ అనేది ఆంధ్రప్రదేశ్ లోని వివిధ నేరాలను అరికట్టడానికి ఉద్దేశించిన ఒక కార్యక్రమం. ఇది ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి పెడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ వాడకం, అమ్మకం పెరగడం వల్ల యువత చెడిపోతున్నారు. దీనిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “ఆపరేషన్ గరుడ” పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ సరఫరాను అరికట్టడానికి, డ్రగ్స్ వాడేవారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ షాపులలో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం, ఇతర డ్రగ్స్ అమ్మడం వంటి వాటిపై దాడులు చేసి, తనిఖీలు చేస్తున్నారు. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం నేరం. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940 ప్రకారం.. కొన్ని రకాల మందులను వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం చట్టవిరుద్ధం. ఇలాంటి మందులను ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మితే.. అమ్మిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో, మందులు కొన్న వ్యక్తిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ చట్టం కింద, కొన్ని రకాల మందులు మాత్రమే ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మడానికి అనుమతి ఉంది. వీటిని ఓవర్ ది కౌంటర్ మందులు అంటారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036